క్లుప్తంగా

వరిలో మానిపండు తెగులు

పెదవేగి : వరిని మానిపండు తెగులు ఆశిస్తోందని మార్టేరు వ్యవసాయ పరిశోధన కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త రామబద్రిరాజు సూచించారు. బుధవారం అమ్మపాలెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారిణి ఎం ప్రియాంక ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మానిపండు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ ఫణికుమార్ మాట్లాడుతూ వరిలో వచ్చే పొడ తెగులు నివారణకు హెక్సాకొనాజోల్ 2ఎంఎల్ నీటిలో కలిపి, దోమల నివారణకు ఫెక్సలోన్ పిచికారీ చేసుకోవాలని సూచించారు. సందర్శించి, ఇంగువ, పుల్లటి మజ్జిగ, కోడిగుడ్డు కషాయం, ఘనజీవామృతం, అగ్నిహస్త్రం, బ్రహ్మాస్త్రం వంటి కషాయాలతో సాగు చేస్తోన్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చందు సత్తిబాబు వరి పొలాన్ని సందర్శించారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

దెందులూరు: సోమవరప్పాడు గ్రామంలో సర్పంచ్ సరిగేనాగరాజు, సొసైటీ చైర్మన్ వేమూరి బసవపున్నయ్య అధ్యక్షతన గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించనున్నట్టు వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర అన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి విచ్చేస్తారని, శిబిరాన్ని సోమవరప్పాడు, శివారు గ్రామ ప్రజలు సద్వినియోగించుకోవాలని కోరారు.

14 నుంచి కార్యక్రమాలు

దెందులూరు: పోతునూరు, దెందులూరు గ్రంథాలయాల్లో ఈ నెల 14 నుంచి 24 వరకు జాతీయ గ్రంథాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు పోతునూరు గ్రంథాలయ అధికారి రాంబాబు తెలిపారు. నిత్యం ఉదయం 8 నుంచి 8.30 గంటల వరకు కథలు వినడం, 8.30 నుంచి 10 గంటల వరకు పుస్తకాలు చదవడం, 10 నుంచి 10.10 వరకు విరామం, 10.10 నుంచి 10.30 వరకు పుస్తక సమీక్ష, 10.30 నుంచి 11 గంటల వరకు కథలు చెప్పడం, 11 నుంచి 12 గంటల వరకు స్పోకెన్ ఇంగ్లిష్, డ్రాయింగ్‌పై విద్యార్థులకు శిక్షణ కల్పిస్తామని పేర్కొన్నారు.

చేబ్రోలు సభకు తరలిరండి

భీమడోలు: చేబ్రోలులో జగనన్న గృహకాలనీని గురువారం ఉదయం 10 గంటలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించనున్నారని భీమడోలు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు బుధవారం తెలిపారు. చేబ్రోలులో జరిగే కార్యక్రమానికి మండలం నుంచి జగనన్న కాలనీలో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు, ఇంటి స్థలాలను పొందిన మహిళలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

బస్‌పాస్‌ల పంపిణీ

ఉంగుటూరు: ఉంగుటూరులో దివ్యాంగులకు బస్‌పాస్ మేళా నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయ పక్కనే ఉన్న కమ్యూనిటీ హాల్‌లో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ తాడేపల్లిగూడెం డిపో మేనేజర్ వైఎస్ఎన్ మూర్తి, ఎంపీపీ గంట శ్రీలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఎం.మంగారావు తదితరులు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో 82 మంది దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందించారు. బస్‌పాస్‌లకు అయ్యే ఖర్చును వైఎస్సార్ సీపీ నాయకుడు రంగు వెంకటేశ్వరరావు అందించారు.

సాయిబాబాకు పూజలు

ఉంగుటూరు: స్థానిక సద్గురు నాగ షిర్డీ సాయినాథ పంచాయతన క్షేత్రంలో బుధవారం ప్రత్యే క పూజలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు కాగడ హారతి, గణపతిపూజ మొదలు కుని పుణ్యాహవచనం, గురుమండల అర్చన, 108 కళాశాల పూజ, సీతారామ లక్ష్మణ ఆంజనేయ పంచలోహ విగ్రహాలకు సంప్రోక్షణ, గ్రామ ప్రదక్షిణ, అష్టోత్తరం, అగ్నిప్రతిష్టాపన, హోమాలు, సాయంత్రం సంధ్యాహారతి, శేజహారతి, ఉయ్యాల సేవ నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులతో పాటు అక్కిన లక్ష్మీనారాయణ, స్వరాజ్యలక్ష్మి, నాగేంద్రబాబు, బాల నాగేశ్వరరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ఎంపీపీ పాఠశాలల తనిఖీ

ఉంగుటూరు: స్థానిక ఎంపీపీ పాఠశాలలను జిల్లా విజిలెన్స్ కమిటీ కోనే వీర వెంకట సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనం నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు. రికార్డులు, స్టాక్ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు రుచిగా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. వంట చేసే ప్రదేశాలు, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

దూరవిద్య ద్వారా వ్యవసాయ సర్టిఫికెట్ కోర్సు

దెందులూరు: ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి దూరవిద్య ద్వారా వ్యవసాయ సర్టిఫికెట్ కోర్సు శిక్షణ ప్రారంభించినట్లు ఏరువాక సైంటిస్టు కె.నాగేంద్ర చెప్పారు. మంగళవారం సోమవరప్పాడులో ఆయన మాట్లాడుతూ ఈ వర్సిటీ ద్వారా వ్యవసాయ విద్యలో ఎనిమిది వారాల (రెండు నెలల) వ్యవధిలో ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులు అందిస్తోందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు చిరుధాన్యాలు, జీవన ఎరువులు, పట్టుపురుగుల పెంపకం, సేంద్రియ ఎరువులు, వర్మీ కంపోస్టు తయారీ విభాగాల్లో రూ.1500 చొప్పున ఫీజు చెల్లించి కోర్సులో చేరవచ్చన్నారు. అభ్యర్థులు ఇంటర్నెట్, కంప్యూటర్, ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్ కలిగి ఉండాలన్నారు. ఈ సర్టిఫికెట్ కోర్సు చేయడానికి ఆసక్తి కలిగిన వారు తమ పేర్లను నవంబర్ 15వ తేదీలోగా నమోదు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలను 80087 8877, 91106 2727 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా


భీమడోలు: పోలసానిపల్లిలో వృద్ధురాలికి కళ్లజోడు పెడుతున్న ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు


పెదవేగి : వేగివాడలో మందులను పంపిణీ చేస్తున్న దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి


దెందులూరు : పెరుగ్గూడెంలో అబ్బయ్యచౌదరితో ప్రజాప్రతినిధులు, నాయకులు


భీమడోలు : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం


గణపవరం: ఎ.గోపవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం


ఉంగుటూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్య పరీక్ష చేస్తున్న వైద్యుడు

ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదవేగి : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలతో పేదల ఆరోగ్యానికి భరోసా ఏర్పడిందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలం వేగివాడ గ్రామంలో బుధవారం ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పూర్తిస్థాయి ఆరోగ్యం చేకూరాలన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష పథకం రూపొందించి అమలు చేస్తున్నట్టు చెప్పారు. క్షేత్ర స్థాయిలో ప్రతి గడపకు వెళ్లి ప్రజల అనారోగ్య సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. 45 రోజుల పాటు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఐదు దశల్లో కొనసాగుతుందన్నారు. ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించి, ఒక్క రూపాయి ఖర్చు లేకుండానే కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందిస్తున్నామని వివరించారు. అవసరమైన మందులు ఇస్తున్నట్టు చెప్పారు. వేగివాడ పంచాయతీ పరిధిలోని ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఎమ్మెల్యే చేతులు మీదుగా మందులు పంపిణీ చేశారు. పలువురికి కళ్లజోళ్లు అందజేశారు. తొలుత ఐసీడీఎస్ బృందం ఏర్పాటుచేసిన స్టాల్స్‌లోని పౌష్టికాహార వంట పదార్థాలను ఎమ్మెల్యే రుచిచూసి అభినందించారు. శిబిరానికి వచ్చిన ప్రజలతో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, ఎంపీపీ తాతా రమ్య, ముండూరు సొసైటీ చైర్ పర్సన్ చెరుకూరి ప్రసాదరావు, పాకలపాటి ఫిలిప్, నిట్టా వెంకటేశ్వరరావు, వీరమల్లు శ్రీను, కొనకళ్ల శ్రీను, గోగు ప్రసాద్, కొలుసు వెంకటేశ్వరరావు, దాసరి చిట్టియ్య, గోరింకల శ్రీనివాసరావు, తమ్మిట ప్రసాదరావు, తాకంకి పెద్దిరాజు, పాల కొండయ్య, తహసీల్దార్ ఎన్ నాగరాజు, ఎంపీడీఓ జి.రాజ్ మనోజ్, ఈవోపీఆర్‌డీ శ్రీనివాసులు, వైద్యాధికారులు ఐసీడీఎస్ సిబ్బంది, సచివాలయ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

దెందులూరు: ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. బుధవారం పెరుగ్గూడెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామ సర్పంచ్ యలమర్తి రేవతి రామకృష్ణ, సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి) ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంతో పాటు వైద్యసేవలు సైతం ఇంటింటికి పంపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే గొప్ప మనస్సు ఉన్న నాయకుడన్నారు. 20 విభాగాల్లో వైద్య బృందం 642 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యలమర్తి బాపూజీ, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు యలమర్తి సత్తిబాబు, నల్లూరి శ్రీమన్నారాయణ ఉన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా..

భీమడోలు: ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. పోలసానిపల్లి నెం.1 ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. ప్రజల ఆరోగ్యాన్ని ఇంతగా పట్టించుకున్న ప్రభుత్వాలను గతంలో ఏన్నాడూ చూడలేదన్నారు. సీఎం జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు దేశ చరిత్రలోనే నిలిచిపోతాయన్నారు. ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో 422 మంది రోగులకు వివిధ రకాల పరీక్షలు చేసి వారికి మందులు అందించారు. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పల్స్ చెక్ చేయించుకున్నారు. వృద్ధులకు ఉచితంగా కళ్లజోళ్లను అందించారు. ఇక్కడ జరిగిన సభకు సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేనా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కనమాల రామయ్య, ఎంపీటీసీ అంబటి దేవీ నాగేంద్ర ప్రసాద్, భీమడోలు సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, నియోజకవర్గ జగన్‌సేవాదళ్ కన్వీనర్ తుమ్మగుంట రంగ, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, గ్రామకార్యదర్శి ఎస్.ఠాగూర్, నాయకులు చిలపర్తి రామారాయుడు, మధు, వైద్యులు కె.శ్రీలక్ష్మి, బి.లీలాప్రసాద్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష

గణపవరం: పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని జెడ్పీటీసీ దేవారపు సోమలక్ష్మి అన్నారు. బుధవారం అగ్రహార గోపవరంలో ఏర్పాటుచేసిన ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ద్వారా పేదలకు వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయని, వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని, ఆరోగ్యవంతులుగా జీవించాలన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పుప్పాల చినబాబు మాట్లాడుతూ ఇంతవరకూ ఏ ప్రభుత్వమూ వైద్యానికి ఇంత ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. గ్రామ సర్పంచ్ పాతంశెట్టి పద్మ, మాజీ సర్పంచ్ పాతంశెట్టి శ్రీను, ఎంపీటీసీ సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దండు రాము, తహసీల్దార్ పమ్మి లక్ష్మి, ఎంపీడీవో జ్యోతిర్మయి, పార్టీ నాయకులు మారిశెటి అబ్బులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈశిబిరంలో పీహెచ్‌సీ వైద్యాధికారులు కిరణ్మయి, ప్రియాంక, ప్రసూతి వైద్య నిపుణులు దివ్యారెడ్డి, శ్వేతశ్రీ తదితరులు వైద్యసేవలు అందించారు. 200 మంది వైద్యసేవలు పొందగా 106 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఐసీడీఎస్ వారు ప్రదర్శించిన పౌష్టికాహార స్టాల్స్ ఆకట్టుకున్నాయి.

ఉప్పాకపాడులో 307 మందికి సేవలు

ఉంగుటూరు: ఉప్పాకపాడులో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ ఎస్.ఆల్బర్ట్, ఆర్థో ఎంఎం షారిక్, డాక్టర్ డి.శ్రవణ్‌రెడ్డి, డాక్టర్ ఈ. సాయి అనూష వైద్యసేవలు అందించారు. మొత్తం 307 మంది ఆరోగ్య శిబిరానికి రాగా, వైద్యులు వారికి పరీక్షలు నిర్వహించి, మందులను అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, ఆరోగ్యసిబ్బంది, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

పెదపాడు : జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరమని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు అన్నారు. పెదపాడు మండలం వీరమ్మకుంట గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఓపీ రిజిస్ట్రేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందులు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల ఆరోగ్యం మెరుగుపర్చేందుకు జగనన్న ఆరోగ్య సురక్షను ప్రవేశపెట్టారని పద్మశ్రీ చెప్పారు. మండల ప్రత్యేక అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ జి.విజయకుమార్ రాజ్, వైద్యులు పాల్, చక్రధర్, ఏఎంసీ చైర్మన్ అప్పన కనకదుర్గాప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, సర్పంచ్ మరడాని చంటి, ఎంపీటీసీ పూడి అప్పలస్వామి, గుణుపూరు మహేష్, పాల్గొన్నారు.


పెదపాడు : వీరమ్మకుంటలో వైద్యపరీక్షలను పరిశీలిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

పథకాలతో మహిళలకు లబ్ధి


గ్రామ సచివాలయం-1 భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

పెదపాడు : ఆసరా, చేయూత, అమ్మఒడి, సున్నా వడ్డీ వంటి పథకాల ద్వారా మహిళలకు లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. బుధవారం రాత్రి పెదపాడులోని గ్రామ సచివాయం-1 భవనాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని డ్వాక్రా సీసీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలోని డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు సున్నా వడ్డీగా రూ.2.56 కోట్లు అందించినట్టు చెప్పారు. చేయూత నాలుగో విడత సాయం జనవరిలో అందనుందన్నారు. మండలంలోని డ్వాక్రా మహిళలకు ఆసరా ద్వారా రూ.32 కోట్లు అందగా, పెదపాడు గ్రామంలోనే రూ.3.80 కోట్లు అందించినట్టు వివరించారు. పథకాలు, పాలన నచ్చితేనే తమకు ఓటు వేయాలని ధైర్యంగా చెప్పగలిగే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు.

ప్రజా సంక్షేమం సీఎం జగన్ లక్ష్యం

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదపాడులోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంతం, ధనలక్ష్మీపురం గ్రామంలో బుధవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు చేకూరిన పథకాల లబ్ధిని వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ బిల్లు ఎక్కువగా రావడం, పిల్లలకు ఉద్యోగులుగా ఉండడంతో పింఛన్లు నిలిచిపోయాయని పలువురు ఎమ్మెల్యే వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎమ్మెల్యే విద్యుత్ శాఖ ఏఈతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. అర్హులందరికీ పథకాలు వర్తింపజేయాలని అన్నారు. గ్రామ సచివాలయానికి వచ్చే ప్రజలను గౌరవించి, వారి పని పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ అప్పన కనకదుర్గా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, గోగుంట సొసైటీ అధ్యక్షుడు భావరాజు సత్యనారాయణ, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, మండల ఉపాధ్యక్షురాలు రెడ్డి స్వర్ణకుమారి, సర్పంచ్ కొత్తూరు జీవనకుమారిలు సచివాలయంలోని వివిధ గదులను ప్రారంభించారు. బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, ఎంపీటీసీ కర్రె మరియమ్మ, ఎంపీడీఓ ఎస్ నిర్మలజ్యోతి, ఏపీఎం దాసరి సుమలత, వడ్డి కార్పొరేషన్ డైరెక్టరు ఘంటసాల ప్రభాకరరావు, నాయకులు సంబంగి శ్రావణ కుమార్, కొత్తూరు విమలరావు, కాలి నాగభూషణం, చేపేని కృష్ణ, రెళ్ల రమణ డ్వాక్రా సీఏలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దేవరగోపవరంలో బెయిలీ వంతెన ప్రారంభం

- కాలిబాట వంతెన సమస్య పరిష్కారంతో గ్రామస్తుల హర్షం
- ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబుకు సత్కారం


నూతన బెయిలీ వంతెనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

నిడమర్రు: సంక్షేమం, అభివృద్ధి లక్ష్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. రూ.20 లక్షలతో దేవరగోపవరంలో పందికోడు మురుగు డ్రెయిన్‌పై నిర్మించిన కాలిబాట బెయిలీ బ్రిడ్జ్‌ని ఎమ్మెల్యే వాసుబాబు ప్రారంభించి మాట్లాడారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కాలి బాట వంతెన సమస్య పరిష్కరించామన్నారు. ఈ వంతెన నిర్మాణానికి జెడ్పీ నుంచి రూ.5 లక్షలు, మండల పరిషత్ నుంచి రూ.5 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. జెడ్పీటీసీ కోడే కాశీ ద్వారా రూ.4 లక్షలు, దేవరగోపవరంలో దాతలు రూ.6 లక్షలు సమకూరడం అభినందనీయన్నారు.

ఎమ్మెల్యేకు సత్కారం

2013 ఆగస్టులో వచ్చిన వరదలకు దేవరగోవవరం గ్రామం వద్ద పందికోడు మురుగుడ్రెయిన్‌పై ఉన్న ఆర్‌సీసీ కాలిబాట వంతెన కుంగిపోయి నీటి ప్రవాహంలో కొట్టుకు పోయింది. నాటి నుంచి ఈ వంతెన నిర్మించాలని ప్రజలు అధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి మొరపెట్టుకుంటున్నారు. ఎమ్మెల్యే వాసుబాబు చొరవతో ఇన్నాళ్లకు బెయిలీ వంతెన నిర్మించారని జెడ్పీటీసీ కోడే కాశి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబును గజమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పెదనింద్రకొలను గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, సర్పంచ్ తుమ్మూరి వెంకట నారాయణమ్మ కృష్ణరావు, ముగ్గళ్ల యాకో బు, ఉప సర్పంచ్ కందులపాటి మహేష్ కుమార్, వైస్ ఎంపీపీలు బండి రమణావిస్సాకు, సమయం వీరరాఘవులు, ఎంపీటీసీ చినిమిల్లి నరసింహమూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కోడూరి రాంబాబు, మద్దిరాల బుజ్జి, ఉపాధ్యక్షుడు తుమ్మూరి శ్రీను, మెంబరు చోడగిర నాగబాబు, దాతలు కేశన శ్రీను, మద్దిరాల చిన వెంకటేశ్వరరావు, మద్దిపట్ల సుబ్బయ్య తదితరులున్నారు.



రెండు, మూడు రకాల రసాయనాలు వాడొద్దు


వైఎస్సార్ పొలంబడిలో రైతులకు సూచనలిస్తున్న ఏడీఏ మురళీకృష్ణ

గణపవరం: రైతులు వరికి పొట్టతగిలే వరకూ ఎలాంటి పురుగు మందులు వాడనవసరం లేదని, అలాగే రెండు, మూడు రకాల పురుగుమందులు కలిపి పిచికారీ చేయవద్దని తాడేపల్లిగూడెం వ్యవసాయశాఖ ఏడీఏ పి.మురళీకృష్ణ రైతులకు సూచించారు. బుధవారం గణపవరం మండలం అప్పనపేట గ్రామంలో వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ఎస్‌డబ్ల్యుఓటీ విశ్లేషణ గురించి రైతులకు వివరించారు. పురుగు మందులు స్ప్రేయింగ్ చేసే సమయంలో నాలుగైదు రకాల పురుగుమందులు, రెండు మూడు రకాల తెగుళ్ల మందులు కలిపి పిచికారి చేయడం వలన ఆమందు శక్తి కోల్పోయి పూర్తిగా నిష్ప్రయోజనం అవుతుందన్నారు. దీనివల్ల రైతులకు ఆర్థిక భారం పెరుగుతుంది తప్ప తెగుళ్లు అదుపుకావన్నారు. రైతులు ఒకరకం పురుగుల మందు, ఒకరకం తెగుళ్ల మందును మాత్రమే కలిపి పిచికారీ చేయాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి యర్రంశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఈనెల 15వతేదీ నుంచి కేంద్రాలలో గోనె సంచులు అందుబాటులో ఉంటాయన్నారు. అనంతరం రైతులకు సాగుకు సంబంధించి పలు అనుమానాలు నివృత్తి చేశారు. రైతులతో బెలూన్ ఆట ఆడించారు. కార్యక్రమంలో సర్పంచ్ నక్కా సూరి బంగారయ్య, ఎంపీటీ కొల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ


ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే

పెదవేగి : మండలంలోని వేగివాడ, చక్రాయిగూడెం గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన వారి కుటుంబాలను ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి గురువారం పరామర్శించారు. వారికి ఆర్థిక సాయం అందజేశారు. వేగివాడలో దోమ తోటి మరియమ్మ, పందిలోయరాజు కుటుంబీకులను పరామర్శించారు. బుసనబోయిన శివరామకృష్ణ భార్య ఇటీవల మరణించగా ఆమె కుటుంబీకులను పరామర్శించారు. చక్రాయిగూడెంకు చెందిన తాడిగడప వెంకటేశ్వరరావు కుటుంబీకులను పరామర్శించారు.

మృతదేహాల వద్ద నివాళి

అమ్మపాలెంలో చెందిన మరీదు శ్రీనివాసరావు మరణించగా ఆయన మృతదేహంపై ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి పూలమాల ఉంచి నివాళులర్పించారు. లక్ష్మీపురంలో పొనుగంటి సత్యనారాయణ మరణించగా ఆయన మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన పార్టీ మండల అధ్యక్షుడు జానంపేట బాబు, కొప్పాక సొసైటీ చైర్‌పర్సన్ చళ్లగొళ్ల భూస్వామి, మండల సచివాలయాల కన్వీనర్ కేశన సతీష్ తదితరులు ఉన్నారు.

సర్పంచ్ కొడుకుపై చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నాని, జెడ్పీటీసీ లీలానవకాంతం

దెందులూరు: జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతంను వివక్షతతో దూషణలు చేస్తున్న మండలంలోని జోగన్నపాలెం గ్రామ సర్పంచ్ కుమారుడు మధుపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, ఎస్సీ సర్పంచులు, ఎంపీటీసీలు కోరారు. బుధవారం జోగన్నపాలెంలో దళిత జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, పోతునూరు, గాలాయగూడెం, గోపన్నపాలెం సర్పంచులు బోదుల స్వరూప్, చిలకా వెంకట సుబ్బారావు, కోటే నాగమల్లేశ్వరి కుమార్, సొసైటీ చైర్మన్ పాకలపాటి శ్రీనివాసరావులు మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో సర్పంచ్ కుమారుడు మధు జెడ్పీటీసీని దూషించడం, దౌర్జన్యం చేయడం, అధికారులను బెదిరించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఎన్నికల నాటి నుంచీ గ్రామ సర్పంచ్ రాకపోయినా, ఆమె కుమారుడు మధు సర్పంచ్‌లా వ్యవహరిస్తున్నారని, ఉద్యోగులపై పెత్తనం చెలాయిస్తున్నారని, ప్రజాప్రతినిధులను అవమానిస్తున్నారని ఆరోపించారు. రెండేళ్లుగా మధు గ్రామ పంచాయతీల అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకుంటున్నారని, కులాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధుపై ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరికి, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. సమావేశంలో ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, జోగన్నపాలెం గ్రామ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు నిట్టా గాంధీ ఉన్నారు.